క్లుప్తంగా

‘ప్రజాగర్జన’ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజాగర్జన సభ పూర్తి స్థాయిలో విజయవంతమైందని సీపీఐ మరోసారి తన సత్తా చాటిందని పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాగర్జన విజయవంతం చేసిన ప్రతీ కార్యకర్తకు, నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న కాలంలో సమస్యల పరిష్కారానికి పునరంకితం అవుతామని తెలిపారు.

సమస్యలు గాలికొదిలేసిన ప్రభుత్వం

ఖమ్మంరూరల్: బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలు గాలికొదిలేసిందని, మతతత్వ బీజేపీని భవిష్యత్‌లో వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చే విధంగా మోదీ నిర్ణయాలున్నాయని పేర్కొన్నారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

రఘునాథపాలెం: దివ్యాంగుల పింఛన్ పెంచినందుకుగాను సోమవారం మండలంలోని చిమ్మపూడి పంచాయతీ కార్యాలయంలో దివ్యాంగులు, వైస్ ఎంపీపీ గుత్తా రవి, సర్పంచ్ గొర్రె కృష్ణవేణి ఆధ్వర్యంలో సీఎం, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంచారు. వార్డ్ మెంబర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్తయ్య, రైతుబంధు మండల కన్వీనర్ సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. మూడు రోజులుగా టూటౌన్ ప్రాంతంలోని డివిజన్లలో నీటి సరఫరాలు నిలిపివేశారు. దానవాయిగూడెం వాటర్ బెడ్ నుండి రమణగుట్టపై కొత్తగా నిర్మించిన ఓవర్‌హెడ్ వాటర్‌ట్యాంక్‌కు పైపులైన్ల కనెక్షన్లు ఇవ్వడంతో నీటి సరఫరా నిలిచి పోయినట్లు అధికారులు వెల్లడించారు. కనెక్షన్లు పూర్తికావడంతో తాగునీటి సరఫరా పునరుద్ధరిస్తున్నామని పేర్కొన్నారు.

పాఠశాలలో సీసీ కెమెరా చోరీ

నేలకొండపల్లి: మండలంలోని అప్పలనరసింహాపురం ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. సెలవుల అనంతరం సోమవారం పాఠశాలకు రాగా ఈ విషయాన్ని గుర్తించామని ప్రధానోపాధ్యాయుడు అచ్యుత్‌రావు తెలిపారు. స్థానిక పోలీసులకు హెచ్‌ఎంతో పాటు శీలం రాంబాబు ఫిర్యాదు చేయడమే కాక ఎంఈఓ, డీఈఓకు సమాచారం ఇచ్చారు

బడ్డీకొట్టులో నగదు..

తిరుమలాయపాలెం: మండలంలోని గోల్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గోపాయిగూడెం స్టేజీ వద్ద బడ్డీకొట్టులో చోరీ ఘటనపై సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కొండా రాజశ్రీ బడ్డీకొట్టు నిర్వహిస్తోంది. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నీళ్ల కావాలి అని చెప్పి ఆమె అవి ఇచ్చేలోపే గల్లా పెట్టెలో ఉన్న రూ.10వేలను ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నగరంలో సినిమాలు

వినోద	టక్కర్
సాయిరాం	ట్రాన్స్‌ఫార్మర్స్
ఆదిత్య	బిచ్చగాడు 2
శ్రీనివాస	అన్‌స్టాపబుల్
సుందర్	విమానం

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్


కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	42	బచ్చలికూర	2
వంకాయ	36		10
బెండకాయ	30	పాలకూర	3
పచ్చిమిర్చి	70		10
కాకర	56	చుక్కకూర	2
బీర	48		10
దొండ	30	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	80	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	20	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	24		20
ఆలుగడ్డ	24	కొత్తిమీర	1
చామగడ్డ	46		15
క్యారెట్	60	పుదీన	1
నాటుదోసకాయ	30		15
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

వందశాతం వసూళ్లే లక్ష్యం

కేఎంసీ పరిధిలో ఆస్తి పన్నుపై ప్రత్యేక దృష్టి

- ఇళ్ల యజమానులకు నోటీసులు జారీ చేస్తున్న సిబ్బంది
- ఈనెలాఖరులోగా చెల్లిస్తే 2 శాతం వడ్డీ మినహాయింపు





యజమానులకు జారీ చేసే నోటీసులను బిల్ కలెక్టర్లకు ఇస్తున్న ఆర్ఓ శ్రీనివాసరావు (ఇన్‌సెట్) డిమాండ్ నోటీసు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థిక సంవత్సరంలో తొలి రోజు నుండే ప్రణాళికాయుతంగా సాగుతున్నారు. ప్రభుత్వం ఎర్లీబర్డ్ స్కీం ప్రకటించగా.. ఏప్రిల్‌లో గణనీయమైన స్థాయిలోనే పన్నులు రాబట్టారు. ఇక ఆర్థిక సంవత్సరాన్ని రెండు భాగాలుగా విభజించి మొదటిది జూన్ నెలాఖరు వరకు, రెండో భాగం డిసెంబర్ నెలాఖరు వరకు పరిగణలోకి తీసుకున్నారు. ఈ గడువులోగా పన్ను చెల్లించాలని, లేకపోతే జరిమానా విధించాల్సి వస్తుందని చెబుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.

డిమాండ్ నోటీసులు జారీ..

ఆస్తిపన్నులు వసూలు చేసేందుకు కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి గతేడాది నుండి ప్రత్యేక చర్యలు తీసుకుంటుండగా సత్ఫలితాలు వస్తున్నాయి. పన్నులు చెల్లించాల్సిన వారికి గుర్తుచేసేలా నోటీసులు జారీ చేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో నోటీసులు ఇవ్వడంతో మంచి ఫలితాలు రాగా, ఎర్లీ బర్డ్ స్కీం సమయంలోనూ పన్నులు మెరుగ్గానే వసూలయ్యాయి. ఇక మొదటి అర్ధ వార్షిక సంవత్సరం ఈ నెలాఖరుతో ముగియనుండగా.. మరోమారు బిల్ కలెక్టర్ల ద్వారా నోటీసులు ఇస్తున్నారు.

ఈ నెల దాటితే రెండు శాతం వడ్డీ..

మొదటి అర్ధ వార్షిక సంవత్సరం జూన్ 30తో ముగుస్తుంది. ఆలోగా ఇంటి పన్ను చెల్లిస్తే వడ్డీ భారం ఉండదు. లేదంటే వచ్చే నెల ప్రారంభం నుంచి రెండు శాతం వడ్డీ వసూలు చేస్తారు. నోటీసులు అందినా, అందకపోయినా ఇంటి నంబర్, అసెస్‌మెంట్ నంబర్ ఆధారంగా కేఎంసీలో, బిల్ కలెక్టర్ల వద్ద, ఆన్‌లైన్‌లో పన్ను చెల్లించవచ్చని అవగాహన కల్పిస్తున్నారు.

ఎర్లీ బర్డ్‌తో రూ.8.40 కోట్లు ఆదాయం

పురపాలకశాఖ ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌లో ఆస్తిపన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ ప్రకటించింది. ఎర్లీ బర్డ్ పేరుతో తీసుకొచ్చిన పథకంతో ముందుగా పన్ను చెల్లించే వారికి వెసులుబాటు ఇవ్వగా పలువురు ఆసక్తి చూపించారు. అధికారులు చేసిన ప్రచారంతో ముప్పై రోజుల్లోనే 12,137 ఇళ్ల నుంచి రూ.10.27 కోట్ల ఆదాయం వచ్చింది. ముందస్తుగా చెల్లింపు చేసిన వారు మినహాయిస్తే మిగతా వారంతా గడువులోగా పన్ను చెల్లించకపోతే ప్రతినెలా వడ్డీ భారం మోయాల్సి ఉంటుంది. అలా జరగకుండా ఈ నెల 30 లోగా పన్ను చెల్లించాలని సూచిస్తున్నారు.

బిల్ కలెక్టర్ల ద్వారా నోటీసులు..

కేఎంసీలో 77,350 ఇళ్లు ఉండగా.. అందులో 12,137 మంది ఎర్లీబర్డ్ స్కీం కింద పన్నులు చెల్లించారు. మిగిలిన 65,223 ఇళ్ల యజమానులు కూడా పన్నులు చెల్లించేలా నోటీసులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే నోటీసులను రెవెన్యూ డివిజన్ల వారీగా బిల్లు కలెక్టర్లకు అందజేసి వారు కేటాయించిన డివిజన్లలో ఇళ్ల యజమానులకు అందజేయనున్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం

అర్ధ వార్షిక సంవత్సరం గడువులోగా పన్ను చెల్లించకుంటే వడ్డీ భారం పడుతుంది. అలా జరగొద్దంటే గడువులోగా పన్ను చెల్లించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ఇందుకోసమే నోటీసులు ఇస్తున్నాం. మొదటి అర్ధ వార్షిక సంవత్సరానికి సంబంధించి వడ్డీ పడకుండా ఉండాలంటే ఈ నెలాఖరులోపు పన్ను చెల్లించాలి. లేనిపక్షంలో జూలై నెల నుండి నెలకు రెండు శాతం వడ్డీ కట్టాల్సి ఉంటుంది.

– జి.శ్రీనివాసరావు, ఆర్ఓ, కేఎంసీ

విద్యార్థులు పెరిగితేనే బడులకు భవిష్యత్

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

కూసుమంచి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగినప్పుడే పాఠశాలలకు భవిష్యత్ ఉంటుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటంతో ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉండటంతో పాటు ఉచిత విద్య, వసతులు లభిస్తున్నాయని, అయినా కొందరు ప్రైవేటుకు మొగ్గుచూపుతున్నారన్నారు. మన ఊరు-మన బడి పథకం అమలు విద్యారంగ శ్రేయోభిలాషుల ఒత్తిడేనన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యలు ప్రమోషన్లు, బదిలీలు తదితర సమస్యలను ఆయన ప్రస్తావించారు. పోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం పాఠశాలలో వసతులను ఎమ్మెల్సీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రేల విక్రంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందిస్తే రేటింగ్



శిక్షణలో మాట్లాడుతున్న ఆంజనేయులు

ఖమ్మంమయూరిసెంటర్: హోటళ్లు, రెస్టారెంట్లలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ (ఫుడ్ స్టాండర్డ్ సేఫ్టీ అథారిటీ ఇండియా) శిక్షణ డైరెక్టర్ డాక్టర్ చాగంటి ఆంజనేయులు సూచించారు. ఖమ్మంలోని శ్రీశ్రీ హోటల్‌లో నగరంలోని హోటళ్ల నిర్వాహకులకు వంటశాలల నిర్వహణ, నాణ్యమైన ఆహారం తయారీ, లైసెన్స్ తీసుకోవడంపై సోమవారం శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ముడిసరుకులు నాణ్యత, ఆహారం తయారీ, భద్రపర్చడంపై అవగాహన కల్పించారు. లైసెన్స్ లేకుండా ఆహారం తయారుచేసి విక్రయిస్తే రూ.5 లక్షల జరిమానాతో ఆరు నెలల జైలు శిక్ష విధిస్తారని తెలిపారు. కాగా, అన్ని సక్రమంగా హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్, సర్టిఫికెట్లు జారీ చేస్తారని చెప్పారు. అనంతరం శిక్షణ పొందిన 36 మంది రెస్టారెంట్ సూపర్‌వైజర్లకు ధృవపత్రాలను అందజేశారు. జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఆడిటర్ వికాస్, శ్రీశ్రీ హోటల్ మేనేజ్‌మెంట్ ఈశ్వర ప్రగఢ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

‘పోలీస్’ ఆధ్వర్యంలో 2కే రన్



రన్‌లో పాల్గొన్న విద్యార్థులతో ఏసీపీ, సీఐ

కూసుమంచి: తెలంగాణా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం కూసుమంచిలో 2కే రన్‌ను నిర్వహించారు. ఈ రన్‌ను ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కూసుమంచి బస్టాండ్ సెంటర్ వరకు ఈ రన్‌ను నిర్వహించగా ఖమ్మం డివిజన్ స్థాయి పోలీసులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు జాతీయ జెండాలను చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నారు. రన్‌లో పాల్గొన్న వారందరికీ పోలీసులు టీషర్ట్‌లు, టోపీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్‌నాయక్, సీఐలు జితేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, ఎస్సైలు రమేష్‌కుమార్, స్రవంతిరెడ్డి, వెంకటకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడికి నివాళి

ఖమ్మంరూరల్: మండలంలోని నాయుడుపేటకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఐ నాయకులు ఎర్రంశెట్టి సీతయ్య(80) సోమవారం గుండెపోటుతో మృతి చెందగా పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎండీ. మౌలానాలు సీతయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జితేందర్‌రెడ్డి, బాబు తదితరులున్నారు.

కేంద్రీయ విద్యాలయంలో యోగా

ఖమ్మంరూరల్: మండలంలోని పోలేపల్లిలో గల కేంద్రీయ విద్యాలయంలో జన్‌భాగిదరి కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులు యోగా చేశారు. విద్యతో పాటు వ్యాయమం, మానసికోల్లాసం, చురుకుదనం ఉండటం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగా లాంటి వాటిల్లో శిక్షణ ఇస్తారని తెలిపారు.

విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

నేలకొండపల్లి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న అన్ని విద్యాసంస్థల్లో తెలంగాణ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి బీ.రాములు సూచించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యా దినోత్సవంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉదయం పతాక వందనం, అనంతరం విద్యారంగంలో సాధించిన విజయాలను సభ ద్వారా వివరించాలని సూచించారు. బడి బాట ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

అమిత్‌షా సభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఉదయ్‌ప్రతాప్

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 15న ఖమ్మంలో నిర్వహించే కేంద్రహోం శాఖా మంత్రి అమిత్‌షా భారీ బహిరంగ సభకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్‌ప్రతాప్ కోరారు. సోమవారం ఖమ్మం లోని టూటౌన్‌లో రాపర్తినగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నాయకులు గెంటెలా విద్యాసాగర్, దొంగల సత్యనారాయణ, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు ఉప్పల శారద, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రప్రదీప్, ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, జిల్లా ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: ఖమ్మంలో ఈ నెల 15న నిర్వహించనున్న కేంద్ర హోంమంత్రి అమిషా పాల్గొనే బీజేపీ బహిరంగ సభకు ప్రజలకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తక్కెళ్లపల్లి నరేందర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. దేశంలో ప్రజల సంక్షేమానికి ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం ఖాయమన్నారు. పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మేక సంతోష్‌రెడ్డి, బొడ్డుపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

పాస్టర్ల సదస్సు

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంచుకొండ క్రీస్తు కృప మందిరంలో పాస్టర్లు సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ త్యాగరాజు కుమారునికి చదువుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. క్రీస్తు కృప ప్రార్థన మందిర కృప యోజన సంఘం వ్యవస్థాపకులు ప్రెసిడెంట్, విశిష్ట సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీత మంద సంజీవరావు దంపతులను సన్మానించారు. తిమోతి గాస్పాలిటీ మినిస్ట్రీ వ్యవస్థాపకుడు ఎం.తిమోతి, కృప యువజన సంఘం ట్రెజరర్ మంద నాగమణి, రమేష్, మారపాక పృథ్వీ, సంఘ సభ్యులు పిచ్చయ్య, ఎం.ప్రభాకర్, ఫెలోషిప్ సెక్రెటరీ లాజర్, ట్రెజరర్ సామ్యూల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై విమర్శలు సరికావు



మాట్లాడుతున్న శేఖర్

కూసుమంచి: పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు విమర్శించడం గర్హనీయమని బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని ముత్యాలగూడెంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి మాట్లాడారు. ముత్యాలగూడెంలో రెండు రోజుల క్రితం ఆలయ ప్రారంభం సందర్భంగా కాంగ్రెస్ నాయకులే ఘర్షణలు సృష్టించి, ఇప్పుడు ఎమ్మెల్యేను విమర్శించడం ఏమిటన్నారు. ఈసమావేశంలో జెడ్పీటీసీ వరప్రసాద్, ఎంపీపీ రమ్య, నాయకులు వేముల వీరయ్య, బెల్లం వేణు, మల్లీడు వెంకటేశ్వర్లు, ఆసిఫ్‌పాషా, ఊడుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రజా సమస్యలు పరిష్కరించాలని రిపబ్లిక్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.సంజీవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం నగర కార్యాలయంలో జిల్లా కన్వీనర్ గన్నవరపు రాజాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు గాలికొదిలేసిన కేసీఆర్ వారోత్సవాల పేరుతో ప్రభుత్వ అధికారులను, ప్రజలను ఇబ్బందులకు గురిచేయటం సరికాదన్నారు. తెలంగాణలో 119 నియోజకవర్గాలలో పోటీ చేస్తామన్నారు. బి.రమేష్, మైసూరు, వీరబాబు, సుబ్బరాజు, నాగేశ్వరావు, రాంబాబు, షేక్ సొందు, రామారావు తదితరుపాల్గొన్నారు.

ఓటర్ జాబితా పరిశీలన

ఖమ్మంఅర్బన్: కేఎంసీ పరిధిలోని నాలుగో డివిజన్‌లో కొత్త ఓటర్లు నమోదు, ఓటర్ జాబితా పరిశీలన కార్యక్రమాన్ని బీఆర్‌ఎస్ నాయకులు చేపట్టారు. సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటు హక్కు లేని వారు నమోదు చేయించుకునేలా అవగాహన కల్పించారు. కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు వలీ, భిక్షం, బుజ్జి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోలో నుంచి పడి మహిళకు గాయాలు

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెం వద్ద వైరా నుంచి ఖమ్మం వస్తున్న ఆటోలో నుంచి ప్రమాదవశాత్తు మహిళ పడి తీవ్రగాయాలైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం వైరా నుంచి వస్తున్న ఆటోలో తనికెళ్లకు చెందిన ఉమారాణి చివరిన కూర్చోగా ఆటో వెళ్తున్న సమయంలో పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆమెను ఆస్పత్రికి తరలించారు.

మద్యం మత్తులో వ్యక్తికి..

ఖమ్మంక్రైం: మద్యం మత్తులోచే తితోపానీపూరి బండికి ఉన్న అద్దాలను గట్టిగా కొట్టడంతో ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన ఆదివారం అర్ధరాత్రి ఖమ్మంలో చోటు చేసుకుంది. అయితే సోషల్ మీడియాలో గంజాయి మత్తులో పలువురు వ్యక్తులు గొడవ పడ్డారని కత్తితో పోడుచుకొన్నారని ఈఘటన గాంధీచౌక్‌లో జరిగిందని విస్తృత ప్రచారం జరిగింది. దీంతో త్రీటౌన్ పోలీసులు విచారణ చేపట్టగా తురక విజయ్ అనే వ్యక్తి పానీపూరి బండి వ్యక్తితో మద్యం మత్తులో గొడవపడి బండికి ఉన్న అద్దాలు చేతితో పగలకొట్టగా చేతికి తీవ్రగాయమై ఘటనా స్థలంలో రక్తం మరకలు పడ్డాయని పోలీసులు తేల్చారు.

కవి ‘బుక్కా’కు నగదు పురస్కారం



సత్యనారాయణను సత్కరిస్తున్న కలెక్టర్, కమిషనర్

ఖమ్మంగాంధీచౌక్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో కవి, రచయిత బుక్కా సత్యనారాయణకు ప్రశంసలు దక్కాయి. ఖమ్మం ట్యాంక్‌బండ్‌పై ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలు, తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలన, ప్రగతిపై కవిత వినిపించగా కలెక్టర్ గౌతమ్, కమిషనర్ ఆదర్శ సురభి సన్మానించి నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కవులు సాధనాల వెంకటస్వామి నాయుడు, లెనిన్ శ్రీనివాస్, రెంటాల చిన్న హుస్సేన్, శలజ, భారతి, వసంత, పుల్లయ్య, శంకర్ రెడ్డి, కాంతేశ్వరరావు పాల్గొన్నారు.

పుస్తకాన్ని సరైన దృక్పథంతో చదవాలి

ఖమ్మంమయూరిసెంటర్: పుస్తకాన్ని సరిపైన దృక్పథంతో చదవాలని ప్రముఖ విద్యావేత్త రవిమారుత్ అన్నారు. సోమవారం లకారం ట్యాంక్‌బండ్ వేదిక మీద పారుపల్లి అజయ్‌కుమార్ రాసిన పుస్తకం నమస్తుభ్యం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని, తెలంగాణ బుక్ ట్రస్ట్ కార్యదర్శి కోయ చంద్రమోహన్, ప్రసేన్, మురళీధర్, శాంతికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు పునఃప్రారంభం

సోమవారం నుంచి పాఠశాలలు పునః ప్రారంభమవడంతో వేసవి సెలవుల్లో సరదాగా గడిపిన విద్యార్థులు బ్యాగులతో పాఠశాలలకు వరస కట్టారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకుని యూనిఫాం, పుస్తకాలు పంపిణీ చేశారు. ఎండలు తీవ్రత తగ్గకపోవడంతో పలు పాఠశాలకు విద్యార్థులు స్వల్పంగా హాజరయ్యారు. - సాక్షి నెట్‌వర్క్



ప్రార్థన చేస్తున్న విద్యార్థులు



స్కూల్ బస్ ఎక్కుతున్న విద్యార్థులు



నేలకొండపల్లి: పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ రాములు



అడ్మిషన్ రాస్తున్న హెచ్‌ఎం



బడిలోకి అడుగులు వేస్తూ..



ఖమ్మంఅర్బన్: శివాయిగూడెం పాఠశాలలో..



కూసుమంచి: సంధ్యాతండాలో పుస్తకాల పంపిణీ..



రఘునాథపాలెం: చింతగుర్తిలో యూనిఫాం పంపిణీ..

రండి బాబూ.. రండి !

- హాస్టళ్లలోని సౌకర్యాలపై ఫ్లెక్సీలతో ప్రచారం



ఫ్లెక్సీలు ఏర్పాటుచేసిన ఆటోలతో సంక్షేమ అధికారి, ఉద్యోగులు

ఖమ్మంమయూరిసెంటర్: ఎస్సీ సంక్షేమశాఖ ద్వారా ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వసతిగృహాల్లోని సౌకర్యాలు, వసతులపై ఉద్యోగులు ప్రచారం చేస్తున్నారు. ఖమ్మంలోని ఎస్సీ బాలుర(ఏ) వసతిగృహం సంక్షేమ అధికారి ఎస్.వెంకటరెడ్డి చొరవ తీసుకుని ఆటోలకు ఫ్లెక్సీలు ఏర్పాటుచేయించి గ్రామీణ ప్రాంతాల్లోని దళితవాడల్లో ప్రచారం చేపట్టారు. విద్యార్థులకు యూనిఫామ్, నైట్ డ్రెస్‌లు, నోట్ పుస్తకాలు, ట్రంక్ పెట్టె ఇతర వస్తువులు అందించడమే కాక నాణ్యమైన భోజనం సమకూరుస్తామని అవగాహన కల్పించారు. ఆధార్ కార్డ్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, నాలుగు ఫొటోలతో వస్తే ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు.